

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 3 జనవరి 2026 పేజీలు 8


# ఓటరు జాబితాను పునఃపరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు.ఓటరు జాబితా లో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలని, అందువల్ల ఈనెల 1న మున్సిపల్ వార్డులవారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరుజాబితానుమున్సిపల్ కమిషనర్లు, బి ఎల్ఓలు, వార్డ్ఆఫీసర్లు పునఃపరిశీలన చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితా ఈసీఐ ఆదేశాలకు మేరకు తయారు చేసిన ఓటరు జాబితాలో పురుష, మహిళ ఓటర్లు సరిపోయేలా ఉండాలని అన్నారు. ఆయా వార్డుల వారిగా రూపొందించిన ఓటరు జాబితాలో ఓటర్ల వివరాలు ఇంటినెంబర్ల ప్రకారం ఉన్నాయో లేదో చూడాలన్నారు.ఒక వార్డు లోని కుటుంబసభ్యులు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక వార్డు లో నిర్దేశించినపరిమితికంటే ఎక్కువఓటర్లులేకుండా చూడాలని, మున్సిపల్ ఎన్నికలసందర్భంగా గుర్తించిన రిటర్నింగ్ అధికారులు చురుకుగా, పూర్తి అవగాహనతో ఉండేవారిని ఎంపిక చేయాలని, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఇండెలిబుల్ ఇంక్ కొను గోలుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో సవరణకు అవకాశంలేదన్న విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ఓటరు జాబితా పై ఈనెల 5 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాకు మున్సిపాలిటీలలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఓటర్ జాబితాల్లో ఎలాంటి తప్పులు దొర్లొద్దు




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** మున్సిపాలిటీలలో ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా తయారు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్లు,సిబ్బందితో ఓటర్ జాబితా తయారుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి గురువారం వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని ఈ ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించి అధికారులు అభ్యంతరాలను వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా జాబితాలపై గుర్తింపుపొందినరాజకీయ పార్టీల నేతలతో 5వ తేదీన మున్సిపాలిటీలలో, 6 వ తేదీన జిల్లా స్థాయి లో సమావేశాలు నిర్వహించి వారి నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి ఈనెల10వ తేదీన మున్సిపాలిటీ వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.ఓటర్ జాబితాలో నమోదు అయి నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అని ఒకే వార్డులో వచ్చే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.ప్రతి (మిగతా వార్త 2వ పేజీలో)

# పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని పదవ తరగతి లో ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు హాజరై పలు సూచనలు చేశారు. విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఎన్నికల కారణంగా కొంత,సంక్రాంతి సెలవుల వల్ల కొన్ని పని దినాలు కోల్పోవడం జరుగుతుంది.విద్యార్థుల ఇంటి దగ్గర సెలవుల్లో చదివే వాతావరణం ఉండకపోవచ్చు.సి.గ్రేడ్ విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉత్తమ ఫలితాలు సాధించిన వారికిఈ సారి 200 సైకిళ్లు ఇవ్వబోతున్నాం అనే విషయం తెలియచే యాలి. ఎట్టి పరిస్థితుల్లో 100% ఉతీర్ణత సాదించాలి.50 రోజుల ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి. సంక్రాంతి సెలవుల్లో గ్రామ యువత/విద్యార్థుల సహకారం తీసుకోవాలి, 10 వతరగతిలో ఫెయిలైతే చెడు వ్యసనాలకు అలవాటు అయే ప్రమాదముంది.సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థులు ఎక్కువగా చదువు మీద శ్రద్ధ చూపక ,(మిగతా వార్త 2వ పేజీలో)

# పట్టణంపై పట్టుకోసం..

## హస్త గతం చేసుకునేందుకు కాంగ్రెస్
## పూర్వ వైభవం కోసం బిఆర్ఎస్
## మున్సిపాలిటీల్లో పోటాపోటీగా ప్రయత్నాలు



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** పల్లెల్లో పంచాయతీ పోరు ముగిసింది. ఇక పట్టణ పోరు వచ్చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ ముసాయిదా జాబితా రావడంతో రాజకీయాలు పల్లె నుంచి పట్టణానికి చేరాయి. పురపోరు లో ఎలాగైనా గెలవాలన్న వ్యూహాలకు పార్టీలు ఇప్పటినుంచే పదును పెట్టడం ప్రారంభించాయి. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల ,తిరుమలగిరి ఐదు మున్సిపాలిటీలో ఒక్కోచోట రాజకీయం ఒక్కోలా ఉంది. కాంగ్రెస్ ,బిజెపి, టిఆర్ఎస్ ఈ మూడు ప్రధాన పార్టీలకు ఈసారి మున్సిపల్ ఎన్నికలు పరీక్షగా కనిపిస్తున్నాయి. గెలిచి తీరాల్సిందే.. అన్న తరహాలో అధిష్టానాలు ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ క్రమంలోనే జిల్లాలో ప్రధాన పార్టీలు చర్చలు మొదలుపెట్టాయి.

**పంచాయతీ అనుభవాలతో..**

గత నెలలో పూర్తయిన పంచాయతీ ఎన్నికల అనుభవాల దృష్టిలో పెట్టుకొని పార్టీలు మున్సిపోల్స్ కు సన్నద్ధమవుతున్నాయి. జిల్లా లో మూడు విడుతల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీగా సర్పంచ్‌స్థానాలు గెలిపించుకున్నాయి. టిఆర్ఎస్‌సూర్యాపేట నియోజకవర్గంలో కొంతమేరకు ప్రభావం చూపగలిగింది. ఈ ఫలితాల ఆధారంగా ఆయా పార్టీలు మున్సిపాలిటీల్లో ఎలా ముందుకు వెళ్లాలని లెక్కలు వేసుకుంటున్నాయి.

**హస్తగతం చేసుకునేందుకు..**

గతనెలలో హుజూర్నగర్,కోదాడ నియోజకవర్గంలో మున్సిపాలిటీలతో పాటుగా సూర్యాపేట,(మిగతా వార్త 2వ పేజీలో)

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జిల్లాబ్యూరో, మేజర్ న్యూస్: రెవిన్యూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చురుకుగావ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి ఆయన శుక్రవారం తన చాంబర్లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమని, ముఖ్యంగా ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ఖచ్చితమైన పరిష్కారం ఉండాలని, తరచు వచ్చే ఫిర్యాదులు తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, పిర్యాదుదారుకు రశీదు ఇవ్వాలని,ఫిర్యాదుల రిజిస్టర్లు, అన్ని వివరాలు కచ్చితంగా నిర్వహించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సం క్షేమ పథకాల అమలులో అవసర సమయాలలో రెవెన్యూ అధికారులు పూర్తిగా భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతినెల తప్పనిసరిగా తహసిల్దార్ ల సమావేశాన్ని నిర్వహిం చడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ భూ భారతి



, పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇం చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి,దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల పట్టణానికి చెందిన గుంటోజు వెంకన్న చారి ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ఆయనతో కలిసి చదువుకున్న స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో చిట్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1995-96 విద్యాసంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం మృతుడి నివాసానికి చేరుకుని భార్య పద్మ, కుమారుడు వంశీని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, తమ వంతు సహాయంగా పూర్వ విద్యార్థులు సేకరించిన మొత్తం రూ.26,000 నగదు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనుకోని విధంగా కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను తట్టుకునేందుకు ఈ సహాయం కొంతైనా ఉపశమనంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.మృతుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

మునుగోడు,మేజర్ న్యూస్:



నల్గొండ జిల్లా టిజిటీఏ అధ్యక్షులు శ్రీనివాస్ టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కుమార్, తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్టిఎస్ ) అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిపాటి శివ సాయి వెంకట వర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ,నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి ,కలెక్టరేట్ ఏఓ మోతి లాల్ ,ఏఓ (మీసేవ) రాజశేఖర్ లను కలిసి టిజిఆర్ఎస్ఏ 2026 క్యాలెండర్ మరియు డైరీని అధికారికంగా ఆవిష్కరించారు.అనంతరం టిజిఆర్ఎస్ఏ మరియు టిజిటీఏ తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్టిఎస్ ) అసోసియేషన్ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యలపై చర్చించడంతో పాటు, సంఘం లక్ష్యాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై అధికారులు సానుకూల స్పందన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్.కె జానీ పాషా,లింగంపల్లి రఘు, సాయి కుమార్, అనిల్, అవినాష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలలో గ్రీన్ గ్రో విద్యార్థిని ప్రతిభ



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో చక్కటి క్రీడా ప్రతిభను కనబరిచి ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికైంది. డిసెంబర్ 30, 31 , జనవరి 1 రోజులలో వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం షరీఫ్ అన్నారం గ్రామంలో పల్లవి మోడల్ స్కూల్ లో 44వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో నల్గొండ జిల్లా జట్టు మొదటి స్థానం లో నిలిచింది. నల్గొండ జిల్లా జట్టు తరుపున తరఫున చిట్యాల పట్టణం లో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కొత్తపల్లి సహస్ర ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికైందని, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి విద్యార్థికి జ్ఞాపికను ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్ , వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి

తుంగతుర్తి, మేజర్ న్యూస్:



రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తుంగతుర్తి మండల కేంద్రం లో ప్రధాన రహదారి యగు రోడ్డు గాంధీ విగ్రహం నుండి కోర్ట్ వరకు గుంటలు పడ్డాయానే పేరుతో గత మూడు నెలలక్రితం రొడ్డంత త్రవ్వి సన్న కంకర పోసి వదిలేయడంతో రోడ్డుమీద వెళుతున్న వాహనాల రద్దీతో లేసిన దుమ్ము.. ధూళి అంత ఇరుప్రక్కల ఇళ్లలో.. షాపులలో నివసిస్తున్న వారిపై మరియు పాదాచారులపై దుమ్ము పడడం.. కళ్ళలో పడడం వలన అనారోగ్యం పాలు కావడం జరుగుతుంది అని అన్నారు. ఎన్నిసార్లు ప్రజానాయకులు నిరసన తెలిపిన అధికారులకు చెవినపడడం లేదు.. స్థానిక ఎమ్మెల్యే సామేల్ చొరవ తీసుకొని ప్రధాన రహదారి రిపేరు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ ,కేతిరెడ్డి గోప్లారెడ్డి, సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, నాయకులు చింతకుంట్ల సురేష్. గోపగాని రమేష్.. గోపగాని వెంకన్న.. రాజేష్. విజయ్. తదితరమహిళలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాల్లో ఎలాంటి తప్పులు దొర్లొద్దు

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తూ,సందేహాలు నివృత్తి చేయాలని ఓటర్ జాబితా సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ప్రొవిషన్ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ,డి పి ఓ యాదగిరి మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రమాదేవి,శ్రీనివాస్ రెడ్డి అశోక్ రెడ్డి,మున్వర్ ఆలీ, సి సెక్షన్ సూపర్డెంట్ సంతోష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పట్టణం పై.. పట్టు కోసం

(మొదటి పేజీ తరువాయి)

తిరుమలగిరి మున్సిపాలిటీల్లో గెలవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఆశిస్తోంది. పక్కాగా దృష్టి పెడితే పెద్ద కష్టమేమీ కాదని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు కైవసం చేసుకోవాలని ఇప్పటికే ఎమ్మెల్యే లు, నియోజకవర్గ ఇంచార్జీలకు పిలుపునిచ్చారు. పురపోరుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలన్న సూచన చేశారు. పంచాయతీ ఎన్నికల్లో హుజుర్నగర్ ,కోదాడ నియోజకవర్గాల్లో పార్టీ ఎలా దూసుకుపోయింధో అదే ఉత్సాహంతో స్థానాలు రావడంలో సూర్యాపేట, తిరుమలగిరి మున్సిపాలిటీల్లో కూడా ఇదే స్పిరిట్ కొనసాగించాలని కోరారు.

**పూర్వ వైభవం కోసం బిఆర్ఎస్..**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరవేసేందుకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బలంగానే ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోనీ అన్ని మున్సిపాలిటీల్లో సైతం మంచి ఫలితాలు రావాలని ఇప్పటికే పార్టీ ముఖ్యులకు, నియోజకవర్గ ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సూర్యాపేట, తుంగతుర్తి, దేవరకొండ , మిర్యాలగూడ, భువనగిరి, తుంగతుర్తి లో పార్టీ ఎలా పనిచేస్తుందో అదే రీతిలో మిగిలిన ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లి స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని స్థానాల్లో గెలుస్తామన్న ఆశ భావంతో బిఆర్ఎస్ నేతలు పురపోరుకు సన్నద్ధమవుతున్నారు.

## పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

పోవడం జరుగుతుంది 10 వ తరగతిలో 5063 మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు.విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మంచి ఫలితాలు సాధించాలి.ఈ సారి బడిబాటి ముందస్తుగానే నిర్వహించాలి.ప్రతిభ గల విద్యార్థుల్ని గురించి, ప్రత్యేక తర్ఫీదునివ్వాలి.-విద్యాబోధనలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గితే మూతపడే ప్రమాదముంది. మన జిల్లా నుండే ముందడుగు వేసి, ప్రభుత్వపాఠశాలల బలోపేతానితో కృషి చేద్దాం.మండలాల వారిగా ప్రధానోపాధ్యాయులను ఒక్కొక్కరిగా పిలిచి,సమీక్ష నిర్వహించారు.ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) భాస్కర్ రావు మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏ.డి.ఎన్.ప్రశాంత్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ.నాగిరెడ్డి,డి. పి. ఓ. విషు? వర్ధన్ రెడ్డి,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## అదనపు బస్సు సౌకర్యం కల్పించాలి

మునుగోడు,మేజర్ న్యూస్:



మునుగోడు బస్టాండ్ కి అభివృద్ధికి అవసరమైన పనులను త్వరలో చేపడతాం అని నల్గొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏం.వి రమణ తెలిపారు.శుక్రవారం ఆయన మునుగోడు బస్టాండ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, బస్సుల రాకపోకలు, ప్లాట్‌ఫారమ్‌ల స్థితిగతులు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తాం అని పేర్కొన్నారు.ముఖ్యంగా త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు, వెలుతురు, సమాచార బోర్డులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, ఎడిసి శౌరయ్య,కంట్రోలర్ అందేకార్ గంగాధర్ , కార్గో సిబ్బంది నరేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేటజిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

## పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించొద్దు



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, డీజే లు ఉపయోగించవద్దు అన్నారు.

## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం అని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇందిరమ్మ కాలనీలో గత కొంతకాలంగా స్థానికులను ఇబ్బంది పెడుతున్న తాగునీటి పైపులైన్ లీకేజీ సమస్యను అధికారులు స్థానిక ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పైపులైన్ లీకేజీ కారణంగా తాగు నీరు వృథా కావడమే కాకుండా, రహదారిపై నీరు నిలిచి స్థానికుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అట్టి సమస్య తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో తవ్వకాలు జరిపి,లీకేజీ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చేశామని తెలిపారు.?గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతామని ఆయన అన్నారు.పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టడానికి సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పొట్ట కుమార్,పొట్ట శరత్, నీరుడి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం చైతన్య యాత్ర



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నల్లగొండపాత కలెక్టర్ ఆఫి స్ దగ్గర టి ఎన్ జి ఓ భవన్ లోజరిగిన ధూప దీప నైవేద్య అర్చక సంఘం చైతన్య యాత్ర రాష్ట్ర అధ్యక్షులు దౌలతా బాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో జరిగినసమావేశంలో వివిద మండలాల అధ్యకులు కన్వీనర్ పాల్గొన్నారు చిట్యాల రామన్నపేట నకిరేకల్ కట్టాగూర్ నార్కట్ పల్లి మండలాల నుండి చాలా మంది అర్చకులు చైతన్య యాత్రలో పాల్గోన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్యకులు మాట్లా డుతూ అర్చకులకు పది వేయ్యల రూపాల జీతానిముప్పై ఐదు వేయిల వరకు చేయ్యాలి అని ఉద్యోగభద్రత ఇందిరమ్మఇళ్లు వృద్యాప్యపించన్లు అక్రమంగా అక్రమించు కున్న దేవాలయ భూములు అర్చకుల వృత్తిలో ఉన్న వారికి ఎల్లాంటి ఇబ్బందులు లేకుండ చేయ్యాలి అని టీఎన్జీవో భవన్ నుండి ఎండోమెంట్ అఫీసు వరకు ర్యాలి తీయ్యడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా అధ్యక్షుడు అన్నం బోట్ల పణికుమార్ శర్మ రామడుగు వెంకటరామయ్య దేవాలయ కమిషనర్ ఇన్పెక్టర్ ఈ ఓలు మున్సిపల్ మార్కెట్ చైర్మన్ హజరు అయిన్నారు.నార్కట్ పల్లి మండలం నుండి పోతుల పాటి రామలింగేశ్వర శర్మ, మండల కన్వీనర్ గుండె పూడి జానకిరామశర్మ, మాంద్ర ఆంజనేయ స్వామి అర్చకులు ఉత్తరపల్లి నరసింహా చార్యులు, నిడిగొండ భగవాన్ శర్మ, రెబ్బ శంకర్ శర్మ, అక్కినపల్లి భీష్మాచార్యులు, జనంపల్లిభూషణ్,పంతులు అధిక సంఖ్యలో అర్చకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**చిలుకూరు, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతో నూతన సర్పంచులు, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని చిలుకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిలుకూరు మండల కాంగ్రెస్ పెద్దలకు నాయకులకు గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధిక సర్పంచులని ఉపసర్పంచులని వార్డు సభ్యులని గెలిపించుకున్న చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ యొక్క మెజార్టీలో పాల్గొని కష్టపడ్డ కార్యకర్తలు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మన అభివృద్ధి ప్రదాతలు పుణ్య దంపతులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తం పద్మావతి రెడ్డి ల ఆశీస్సులు మనందరికీ ఉంటాయని, కోదాడ నియోజకవర్గంలో ఎంపీ ఎలక్షన్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన ఘనత చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీది అని 2023 లో జరిగిన ఎన్నికలలో చిలుకూరు మండలం నుండి భారీ మెజార్టీ ఇచ్చిన ఘనత మన మండలానిది అభివృద్ధి అంటేనే ఉత్తం దంపతులదని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వేల కోట్ల రూపాయలు తీసుకొస్తున్నటువంటి వారిపై ఒక చిన్న న్యూస్ ఛానల్ లో వచ్చిన వార్తల్ని తీవ్రంగా ఖండిస్తూ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానల్స్ వారిని హెచ్చరిస్తూ ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ హనుమంతరావు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సోందుమియా, మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి పుల్లారావు, నూతన సర్పంచులు, పాల్గొన్నారు.

## డిఆర్డిఓ శేఖర్ రెడ్డికి సన్మానం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**నల్లగొండ జిల్లా గ్రామీణఅభివృద్ధి సంస్థ అధికారి వై శేఖర్‌రెడ్డిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఇంజనీర్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు రూపావత్ బాలునాయక్, ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేఖర్ రెడ్డి ని ఇంజనీర్ యూనియన్ ఆధ్వర్యంలో పూల మొక్కను అందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం డి ఆర్ డి ఓ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరర్భంగా డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందరర్భంగా ఇంజనీరింగ్ అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిఆర్‌డిఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు తుల్చానాయక్, జిల్లా కోశాధికారి సమీర్, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు లక్ష్మి, అనిత, రాంబాబు, నాగరాజు, చారి, జులేకర్ అలీ, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన వేముల సాలమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి బాబీ ఫౌండేషన్ చైర్మన్ కూరెళ్ళ అనిత 12వ వార్డు మెంబర్ కూరెళ్ళ అనిల్ 5000 రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ నగేష్ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ వార్డ్ మెంబర్ వేముల లావణ్య బాబీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నరేష్ కిరణ్ శ్రీను నాగయ్య రాము వెంకటేష్ నరసింహ శేఖర్ అనిల్ సురేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్



వలిగొండ, మేజర్ న్యూస్: వలిగొండ గ్రామ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి అత్యవసర పరిస్థితుల్లో దిల్సుఖ్ నగర్ లోని సాయి సంజీవిని హాస్పటల్లో చికిత్స పొందుతున్న పేషెంట్ కు o+ve బ్లడ్ గ్రూపు రక్తాన్ని ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్న వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి ప్రజల కోసమే గ్రామ అభివృద్ధి కోసమే పనిచేస్తానని మా తండ్రి ఆశయాలను నెరవేర్చడమే నా యొక్క సంకల్పమని సందరర్భంగా తెలియజేశారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరం ఏర్పాటు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో స్వర్గీయ షేక్ మజ్జు జ్ఞాపకార్థం స్నేహితులు,లింగగిరి యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఎండి హాఫీజా నిజాముద్దీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లమల్ల రాఘవయ్య, గ్రామ సర్పంచ్ మేడి సునీత రమణ, ఉప సర్పంచ్ చల్లమల్ల సతీష్ ప్రారంభించారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అందించేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయము అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# విషయాన్ని అవగాహన చేసుకొని సమస్యను పరిష్కరించేందుకు విద్యార్థులు ప్రయత్నించాలి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** విద్యార్థులు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న "జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్" కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో చక్రము, విద్యుత్, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ వంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం వల్ల ఆవిరభవించాయని అన్నారు. ఒక అంశంపై పరిశీలన ద్వారా అవగా హన కలుగుతుందని, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఆ విధంగా విద్యార్థులు చిన్నప్పటినుండే ప్రతి అంశాన్ని పరిశీలించాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న రెండు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 284 ప్రదర్శనలు ప్రదర్శిస్తుండగా, ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న విద్యా ర్థులతో పాటు, ఇతర విద్యార్థులు సైతం అన్ని ప్రదర్శనలను బాగా పరిశీలిం చాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జాతీయ స్థాయిలో కనీసం 10 నుండి 15 వరకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ తరగతి గదిలో విన్న అంశాలను ప్రయోగాత్మకంగా అమలు చేయడంలో వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు



ఒక మంచి అవకాశంఅని అన్నారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని టీచర్లకు సూచించారు.విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలను సీరియస్ గా తీసుకొని పాల్గొనాలని,నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి వైజ్ఞానిక ప్రదర్శన చక్కటి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. జిల్లా విద్యార్థుల ఆవిష్కరణలు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి లక్ష్మీపతి, తదితరులు మాట్లాడారు.

# పొగ మంచు ప్రాణానికే ముప్పు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో దట్టమైన పొగ మంచు భయం సుమారుగా 10 గంటల వరకు ఉండడం తో రామన్నపేట ఎస్సై డి నాగరాజు వాహనదారులకు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు దట్టమైన పొగ మంచు వల్ల వాహనదారులు సరియైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లుతుందని ప్రతి ఒక్కరూ లైటింగ్ వాహనాలకు ఉండే విధంగా చూడాలని, ఎక్కువ ఓల్టేజ్ లైట్లు కాకుండా, తగు మోతాదులో ఉండే వోల్టేజ్ లైట్లు వాడాలని, ముందు వెళ్లి వాహనానికి తగిన దూరం పాటించాలని, సడన్ బ్రేకులు వాడ రాదని, తీవ్రమైన పొగ మంచు ఉంటే వాహనము పక్కకు ఆపి మంచు తగ్గిన తర్వాత ప్రయాణం కొనసాగించాలని, డ్రైవింగ్లో క్రమశిక్షణ లేకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నదని చలికాలం చాలా జాగ్రత్తగా రోడ్డు భద్రత పాటించాలని ప్రాణాలు కాపాడుకోవాలని పలు సూచనలు చేశారు.

# సాయి నాదున్ని దర్శించుకున్న సింగర్ మంగ్లీ



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల కేంద్రంలో సాయి సన్నిధిలో నూతన సంవత్సర 3రోజుల వేడుకల్లో భాగంగా గురువారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఈ కార్యక్రమానికి సింగర్ మంగ్లీ విచ్చేసి ఆలయాన్ని సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోలుతా ఆలయ కమిటీ ఛైర్మెన్ వేద పండితుల మంత్రోఛ్ఛలేనతో ఘన స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగ్లీ పాడిన భక్తి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి. ధనుంజయ మాట్లాడుతూ.. ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే సాయి నాధుని కృప తో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుక ల్లో భాగంగా ఆలయంలో పంచామృతాలతో బాబాకు అభిషేకం, శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయినాథుని మూలమంత్ర హెూమం ,నవనారసింహ హెూమం, మహా పూరా?హుతి,అనంతరం శివాలయం నుండి శ్రీ సాయి సన్నిధి వరకు శోభా యాత్ర (భజనలతో, మేళతాళాలతో) కన్నుల పండుగగా నిర్వహించామన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి .వెంకటయ్య, కోశాధికారి ఊరే. కృష్ణయ్యు, గోశాల నిర్వాహకులు కుంభం. పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు తడకమల్ల. శ్రీనివాస్,పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లను తొలగించాలి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట పురపాలికలోని ఆరో వార్డులో ఉన్న బోగస్ ఓట్లను తొలగించాలని ఆ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు తాళ్ల రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన ద్వారా కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాచేపల్లి గ్రామానికి చెందిన ఎరుకలకు తెగిన సం చార కుటుంబీకులు గతంలో యాదగిరిగుట్టకురాగా కొందరి స్వార్థ రాజకీయాల వల్ల వారికి ఓట్లు కల్పించారు. కానీ నేటికీ వారికి ఇక్కడ స్థిర నివాసం లేదు వీరిలో చాలామంది వేరే ప్రాంతాలకు తరలివెళ్లారు. కానీ ఇక్కడ వారికి ఓటు హక్కును అలాగే ఉంచడం వల్ల రిజర్వేషన్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్ర తో పాటు తెలంగాణలో రెండు రాష్ట్రాల్లో వీరికి ఓటు హక్కు ఉండడం విశేషం. దాచేపల్లి లో 127, 128 లో వీరికి ఓట్లు ఉన్నట్టుగా ఆధారాలు ఉన్నాయని తెలిపారు. యాదగిరిగుట్టలో 3-133 అనే ఇంటి నెంబర్ పై బై వేసి దాదాపు 80 పైగా ఓట్లు ఉన్న ఓట్లను వెంటనే తొలగించాలని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ చేయాలని ఆయన కోరారు.

# టి పి టి యు సూర్యాపేట మండల కమిటీ ఎన్నిక





**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా కేంద్ర కార్యాలయంలో సూర్యాపేట మండల టి పి టి యు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మల శ్రీనివాస్, కడపర్తి శ్రీనివాస్ నాయుడులు హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రాజ్యాంగబద్ధంగా రావలసినటువంటి పి ఆర్ సి ని అమలుపరచకుండా కాలయాపన చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ తీవ్రమైన నష్టాన్ని కలగ చేస్తున్నారని అలా కాకుండా వెంటనే పి అర్ సి ని అమలు చేయాలని ,అలాగే పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను కూడా వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేసి ఆరోగ్య భద్రత స్కీం అమలుచేయాలని సిపిఎస్ ఉద్యోగుల డి ఎ ఎరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సూర్యాపేట మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కాసర్ల సైదులు, ప్రాథమిక పాఠశాల పిల్లలమర్రి.ప్రధాన కార్యదర్శిగా అరుణకుమారి, ప్రాథమికోన్నత పాఠశాల కుసుమ వారి గూడెంని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఏనుగు తల రమేష్ వ్యవహరించారు.

# రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం నాడు ఎస్.హచ్.ఓ యాలాద్రి ఆధ్వర్యం లో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగాపోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు,వాహన పత్రాలను పరిశీలించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే జరిగే ప్రమాదాలు,చట్టపరమైన చర్యల గురించి వారికి వివరించారు. నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్. హెచ్.ఓ యాలాద్రి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్.ఐ వినయ్,పోలీస్ సిబ్బంది జె.నవీన్,టి.రాజు తదితరులు పాల్గొన్నారు.ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని పోలీసులు కోరారు.

# ఘనంగా ఎంపీ కుందూరు రఘువీర్ జన్మదిన వేడుకలు..



**హాలియా మేజర్ న్యూస్:** నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ జన్మదినం సందర్భంగా హాలియా మున్సిపాలిటీ నుండి హైదరాబాద్ కుందూరు రఘువీర్ నివాసముకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నల్గొండ ఎంపీ కుందురు రఘువీర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని.. శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ ఈ సందర్భంగా ఎంపీ కుందూరు రఘువీర్ మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా, జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ , సురక్షితంగా అందరూ ఇం టికి వెళ్లాల్సింది గా కోరుకుంటూన్నని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండు నాయక్ , సిద్దు యాదవ్ ,రాజ్ గౌడ్, వినోద్, కరెడ్ల నర్సింహ , రాజశేఖర్ , ఎలమ్మ బాలకృష్ణ మహేష్ ,శ్రీకాంత్ ,శ్రీహరి , సత్యం, నిఖిల్, విశ్వనాద్, గోపి, నవీన్, సాయి,కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులు పంపిణీ



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** గొర్ల కాపర్లు గొర్రెలకు ,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్ల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 600 గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల నరసింహ ,వార్డు సభ్యులు పోగుల శ్రీను ,పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషొద్దీన్. పెండెం ప్రవీణ్, బాలేష్, గొర్రెల పెంపకం దారులు కృష్ణ గట్టయ్యు, సత్తయ్య ,ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

**నాగార్జునసాగర్,మేజర్ న్యూస్:** నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపేలా నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వి ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభిం చారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, హలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామక ృష?, వైన్స్ రాజా ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. కుందూరు రఘువీర్ రెడ్డి ప్రజాసేవా ద ృక్పథాన్ని గుర్తుచేస్తూ, ఆయన జన్మదినోత్సవాన్ని క్రీడా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్ అంతటా



క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, ఐక్యత ఉట్టిపడేలా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామక ృష?, వెంకటేశ్వర్లు, ఈర్ల రాంబాబు, రామక ృషా?రెడ్డి, మద్దూకూరి రాంబాబు, ఓబీసీ నాయకులు జంగయ్యతో పాటు పలువురు , యువ నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాతంగి బాలమ్మ శుక్రవారం మ ృతి చెందారు. వారి పార్థివదేహానికి సర్పంచ్ ఇమ్మడి జయకుమార్ పార్టీ జెండాను కప్పి పూలమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాతంగి బాలమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్,వార్డు సభ్యులు పాల్వాయి రాములు,గంగదారి శ్రీధర్,మాతంగి మహేష్,మాతంగి మల్లయ్య,కుంట పవన్ రెడ్డి, పాల్వాయి వెంకన్న,మాతంగి సాయి,మాతంగి శ్రీను,పాల్వాయి పరశురాములు,పాల్వాయి లింగయ్య,పాల్వాయి జయమ్మ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ ద ృష్టికి తీసుకు వచ్చినట్లయితే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో పరిష్కరించడానికి క ృషి చేస్తానన్నారు, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మిఠాయిలను అందజేశారు. ఈ సందరరేగా ఎంఈఓ చత్రునాయక్ గారు వారిని పూలదండలతో శాలువాతో ఘనంగా సన్మానించారు , ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం



**చందూర్, మేజర్ న్యూస్:** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 25వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీళ్ళందరికీ రెండు సంవత్సరములు నిత్యావసర సరుకులు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా రెండు సంవత్సరములు పూర్తయినది కానీ, ఈ 30 మంది నిరుపేదలు ఇంకా కొంతకాలం మాకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని డాక్టర్ కోడి శ్రీనివాసులకు కోరగా మరో ఆరు నెలలు ఈ సరుకుల పంపిణీ మీకు అందజేస్తానని తెలియజేశారు. ఆరు నెలల తర్వాత కొత్త వారితో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల క ృష?య్య, బోడ సాయిరామ్, బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన ఆలూరి శ్రీరాములు వైద్యానికి రూ. 250000 ల ఎల్ ఓ సి ని శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ పెరుమండ్ల మహాలక్ష్మి దానయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గొడిసె నాగభూషణం గౌడ్, 11వ వార్డు సభ్యులు తోట శ్రీనివాస్ ,మాజీ ఉపసర్పంచ్ ఆకుల సులోచన అంజయ్య గౌడ్, ఆలూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



మోటకొండూరు, మేజర్ న్యూస్:ఇటీవల లారీ ప్రమాదంలో కాలు విరిగి దిల్సుఖ్ నగర్ లోని సాయి సంజీవిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కొండాపురం గ్రామానికి చెందిన మర్రి బిక్షపతిని శుక్రవారం మోట కొండూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొండాపురం సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి త్వరలో కోలుకునే విధంగా చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని కోరారు.

## జాతీయ ఉపాధి చట్టాన్ని కాపాడుకుందాం




**మునగాల, మేజర్ న్యూస్:** 2005లో వామపక్షాల ఒత్తిడితో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి మోడీ సర్కార్ జి రాంజీ పేరుతో నూతన చట్టం తెచ్చిందని ఇది ప్రజా వ్యతిరేకమైన చట్టమని దాని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల ముందు ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కొక్కిరేణి సెంటర్ రోడ్డు పై మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో జి రాం జి చట్టాన్ని తీసుకురాటం సరైనది కాదని అన్నారు మోడీ అధికారులకు వచ్చిన నాటినుండి వైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు , దేశ ప్రజలందరూ ఐక్యమై మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం షేక్ సైదా మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య. సీనియర్ నాయకుల మీద మాట్లాడి వెంకటేశ్వరరావు, వీరబోయిన వెంకన్న, అనంత గురువయ్య, తుమ్మ సతీష్, సోమపొంగు నరసయ్య, ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, మామిడి గోపయ్య, సోమపంగు జానయ్య, బట్టు నాగయ్య, అరె రామక ృషా?రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పై ఎమ్మెల్యేతో చర్చించిన మల్లారెడ్డి

**రామన్నపేట మేజర్ న్యూస్:**నూతన సంవత్సర సందరరేగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోని కొమ్మాయిగూడం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి నూతన సంవత్సర సందరరేగా శాలువా కాలువ కప్పి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ అభివ ృద్ధిపై చర్చించి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు. వీరి వెంట మారేపల్లి జగన్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# స్లాట్ బుకింగ్ కాకపోయే...పత్తి అమ్ముడు పోకపాయే..!

**గతంలో ఒకసారి బుక్ చేసుకుంటే ఎంతైనా దిగుమతి**

**ప్రస్తుతం కిసాన్ యాప్ లో ఎంత ఉంటే అంత దిగుమతి**

**ఏ మిల్లు తిరిగిన ప్రయోజనం లేకపాయే...?**

**ఎవరి చెప్పుకోవాలి దిక్కు తోచని స్థితిలో ఓ వికలాంగ రైతు**



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు స్లాట్ బుకింగ్ సమస్యతో పత్తినీ అమ్ముకోలేని స్థితిలో మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కారింగు నరసింహ అనే వికలాంగ రైతు కన్నీరుమున్నీరు అవుతున్నారు.శుక్రవారం విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం స్పందించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ సమస్యతో పత్తి రైతులం ఇబ్బందులను చాలా ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గతంలో ఒకసారి స్లాట్ బుక్ చేసుకుంటే రైతు వద్ద ఉన్న మొత్తం పత్తిని మిల్లులు దిగుమతి చేసుకునే వెసులుబాటు ఉండేదని ఆయనతో పాటు పలువురు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం కాపాస్ కిసాన్ యాప్ లో రైతు పేరు మీద దిగుమతి ఎంత ఉంటే అంత వరకు స్లాట్ బుకింగ్ అవుతుండటంతో, మిగిలిన పత్తి అమ్ముకుందామంటే ఎవరికి అమ్ముకోవాలో తెలియని పరిస్థితి నెలకొని ఇండ్లలో మూలుగుతుందనీ మండి పడుతు న్నారు .పత్తి అమ్ముకుందామని ప్రతి రోజూ మిల్లుల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి ఫలితం కనిపించడం లేదని వికలాంగ రైతు కారింగు నరసింహ తో పాటు రైతులు వాపోతున్నారు. స్లాట్ బుకింగ్ పై స్పష్టమైన సమాచారం లేకపోవడం రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పంట సాగు కోసం అప్పులు చేసిన రైతులకు ఇది మరింత భారంగా మారిందనీ చెబుతున్నారు. కష్టపడి సాగు చేసిన పంటను అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడటంతో అసలే రబీ (యాసంగి) సీజన్ ప్రారంభం కావడంతో ఎవరికి చెప్పుకోవాలి తెలియని పరిస్థితి నెలకొన్నదనీ చెబుతున్నాడు.దీంతో పెట్టుబడులు లేక రైతన్నలు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.దీంతో పంట కోసం చేసిన అప్పులు తీర్చలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోజూ మిల్లులకు వెళ్లి తిరిగి వస్తున్నాను. ఎవరికి చెప్పుకోవాలో, ఎక్కడ న్యాయం దొరుకుతుందో అర్థం కావడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చిన్న, మధ్య తరహా రైతులతో పాటు వికలాంగ రైతులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని కోరుతున్నారు. కనీసం ఒకసారి స్లాట్ బుక్ చేస్తే మొత్తం పత్తిని కొనుగోలు చేసేలా నిబంధనలను సడలించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే ద ృష్టి సారించాలని, పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని పలువురు రైతన్నలు హెచ్చరి స్తున్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుల గోడును పరిష్కరించాలని కోరుతున్నారు.

# గోడపత్రిక ఆవిష్కరణ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో జనవరి 8వ తేదీన నిర్వహించే సాధన ఫెస్ట్ ఆఫ్ క్రియేటివిటీ- 2026 గోడపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారు ఎంతగానో సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ వనం శ్రీనివాస్, ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రటరీ లయన్ లకుమారపు మల్లయ్య, జిల్లా చైర్ పర్సన్ అలుమ్ని ప్రెసిడెంట్ ఎం.జె.ఎఫ్ లయన్ గాజుల రాజేష్, సిపిడిసి సెక్రటరీ, జిల్లా చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ పి.జె శాంసన్, మిత్ర క్లబ్ సెక్రటరీ మాకం చంద్రమౌళి, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సి.ఓ.ఈ లింగారెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 2026 గోడపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారు ఎంతగానో సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ వనం శ్రీనివాస్, ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రటరీ లయన్ లకుమారపు మల్లయ్య, జిల్లా చైర్ పర్సన్ %డ% అలుమ్ని ప్రెసిడెంట్ ఎం.జె.ఎఫ్ లయన్ గాజుల రాజేష్, సిపిడిసి సెక్రటరీ, జిల్లా చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ పి.జె శాంసన్, మిత్ర క్లబ్ సెక్రటరీ మాకం చంద్రమౌళి, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగ^మయ్య, సి.ఓ.ఈ లింగారెడ్డి పాల్గొన్నారు.

## దేవస్థానానికి పూర్తిస్థాయి కమిటీని నియమించాలి

**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని పడమటి సోమ వారం గ్రామంలో గల అతి ప్రసిద్ధిగాంచిన శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న నాటి నుండి ఇప్పటివరకు దేవస్థానానికి పూర్తిస్థాయిలో కమిటీ లేక అభివ ృద్ధి వెనుకబడి పోయిందని భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి అన్నారు.ఈ సందరరేగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధ్యతగల ఆలయ కమిటీ పూర్తి స్థాయిలో లేక ఆలయ అభివ ృద్ధి కుంటుపడిందని, ఆలయాన్ని పట్టించుకున్న నాథుడే లేడని ఆయన వాపోయారు.కోతుల బెడద ఎక్కువగా ఉందని ఇప్పటివరకు గత రెండు సంవత్సరాలలో చిన్న పాటి అభివ ృద్ధి పనులు కూడా జరగలేదని తెలిపారు.టిఆర్ఎస్ హాయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సహాయ సహకారాలతో జరిగిన పని మాత్రమే ఉన్నదని దేవాలయ పునర్నిర్మాణం గానీ మారెమ్మ పోచమ్మ దేవాలయాల పునర్ నిర్మాణం గానీ టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగినవని అన్నారు. నామమాత్రపు కమిటీ తోటి అభివ ృద్ధి జరగకపోగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు కనీస మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. వెంటనే పూర్తిస్థాయి కమిటీ నియమించి ఆలయ అభివ ృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.



## రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణకు శ్రీకారం

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినుల కోసం 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎన్. యాద గిరి, ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు.ఈ సందరరేగా ఎంఈవో యాదగిరి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో బాలికలు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యల్లో కూడా రాణించాలని పిలుప ునిచ్చారు. ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.పాఠశాల ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ, మాట్లాడుతూ.. విద్యార్థినులలో మనోధైర్యాన్ని నింపే ఒదుకు ప్రభుత్వం ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని, ప్రతి విద్యార్థిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిక్షణలో భాగంగా మాస్టర్ ఆర్. శివ, మరియు మాస్టర్ అనురాధ, విద్యార్థినులకు పలు రకాల ఆత్మరక్షణ మెళకువలను ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కాటం వెంకటేశం



చిట్యాల మండల సర్పంచ్ ల ఫోరం నూతన కమిటీని చిట్యాల మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్పంచుల సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాట%శ% వెంకటేశం, ఉపాధ్యక్షులుగా తాళ్ల వెల్లంల సర్పంచ్ జోగు సురేష్, ప్రధాన కార్యదర్శిగా సుంకనపల్లి సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య ,కార్యదర్శిగా నేరడ గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, కోశాధికారిగా వనిపాకల సర్పంచ్ మహిపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కాటం వెంకటేశం మాట్లాడుతూ సర్పంచ్ ల సమస్యలను పరిష్కరించడానికి క ృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయనను పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**చిట్యాల,మేజర్ న్యూస్:**

చిట్యాల మండలం ఏపూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐదు లక్షల 60 వేల రూపాయల దివిస్ లేబరేటరీ కంపెనీ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల అభివ ృద్ధికి దివీస్ యాజమాన్యం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గతంలో పాఠశాల ఏర్పాటుకు కావలసిన భూమిని, తరగతి గదుల నిర్మాణానికి, ప్రహరీ గోడ నిర్మాణానికి దివిస్ కంపెనీ వారు ఆర్థిక సహాయం చేశారని ఈ సందరరేగా గుర్తు చేశారు. పాఠశాల అభివ ృద్ధికి, గ్రామంలోని వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన దివిస్ కంపెనీ వారికి గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున క ృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పల సైదులు యాదవ్, ప్రధానోపాధ్యాయులు బి మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి డి మల్లేష్, దివిస్ లిజనింగ్ ఆఫీసర్ బి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ శుభాకాంక్షలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గత కొన్ని సంవత్సరాలుగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు విశిష్ట సేవలందించి ఇటీవల పదవి విరమణ పొంది, నేడు సన్మాన కార్యక్రమం జరుపుకుంటున్న బి. రాములు నాయక్ ఎఎస్ఐ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరై, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి, వారి బావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ వారిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ క ృష? నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నట్టే సైదయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజల్లో ఉండే వారికి ప్రాధాన్యం..

## సూర్యాపేటకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

**సూర్యాపేట మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దంగా ఉండాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి ప్రజల్లో ఉండే వారికి ప్రాధాన్యత ఉంటుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య లు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నాయకులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్బం గా వారు మాట్లాడారు.సూర్యాపేట కు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అనే నినాదంతో ఎన్నికల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఒక్కో వార్డుకు పది మంది చొప్పున పోటీ పడుతున్నారని కానీ అర్హులైన అభ్యర్థులకు అంకితభావంతో పనిచేసే వారికి పార్టీ కి విదేయులైన వారికి, గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పార్టీ టికెట్ రాని వాళ్ళు టికెట్లు వచ్చిన అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయాలని పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీ నుంచి తొలగించడమే కాకుండా తిరిగి పార్టీలో చేర్చుకోవడం జరగదని వారు అన్నారు.మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని,మున్సిపాలిటీ గెలుపును దివంగత నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి అంకితం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకమత్యంతో పని చేయాలని ప్రతి వార్డులో కూడా వార్డులోని సీనియర్ సిటిజన్స్ ఉద్యోగస్తులు మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని గెలుపు దిశగా వ్యూహరచన చేయాలని చెప్పారు. వార్డులలో ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధంగా ఉందని ఓటర్ జాబితా పరిశీలించాలని ఓటర్ లిస్టులో పేరు ఉన్నవారు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క ఓటరును కలిసి మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా ప్రయత్నాలు చేయాలని




చెప్పారు.మున్సిపాలిటీ ఎన్నికల కోసం ప్రతి వార్డ్ లో కూడా కో ఆర్డినేటర్లను నియమిస్తామని, జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఆధ్వర్యంలో కోఆర్డినేటర్లు పనిచేస్తారని తెలియజేశారు.ఎక్కడ కూడా చిన్న పొరపాటు కూడా జరగకుండా పనిచేయాలని చిన్న చిన్న పొరపాట్లే పార్టీ మీద ఎక్కువగా ప్రభావాన్ని చూపిస్తాయని,కాబట్టి ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. ఈనెల 5వ తేదీ నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అప్లికేషన్లు ఇస్తామని తెలియజేశారు.ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ వార్డులకు పోటీ చేసినట్లయితే వార్డుకు ఒక దరఖాస్తు సమర్పించాలని చెప్పారు.కాంగ్రెస్‌లో చేరడానికి ఆసక్తిగా ఉన్న వారితో మాట్లాడి పార్టీలో చేర్పించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ పార్టీ యొక్క సోషల్ మీడియా విభాగాన్ని యాక్టివ్‌గా ఉంచాలని సోషల్ మీడియా గ్రూపులను ఏర్పాటు చేసుకొని ప్రతి కార్యక్రమాన్ని కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని తెలియ జేశారు.2014 చాలా మంది టికెట్ రాని వాళ్ళు పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని ఈసారి అటువంటి సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చకిలం రాజేశ్వర్ రావు, అంజద్ అలీ,కక్కిరేణి శ్రీనివాస్,ఎలిమినేటి అభినయ్,రహీం,వేణు, వేములకొండ పద్మ,నర్సయ్య, రెబల్ శ్రీను,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాటమే తప్ప.. ఆచరణలో ఏది?



**వలిగొండ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరాటంగా ప్రకటించిన మూసీ ప్రక్షాళన ఏమైందో సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో కూర శ్రీనివాస్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేసి జిల్లాలో 8 మండలాల్లో 10 లక్షల ఎకరాలతో పాటు ఈ ప్రాంత ప్రజలకు విషపు నీటి నుండి విముక్తి కల్పిస్తామని ముఖ్యమంత్రి గొప్ప మాటలు చెప్పిన అవి ఆరాటానికి తప్ప ఆచరణకు నోచుకోకపోవడం లేదని ఆయన అన్నారు జిల్లాలో మూసీ విషపు నీటికి ప్రత్యామ్నాయంగా అవకాశం ఉన్న బస్వాపురం ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగు,సాగునీరు అందించడానికి అవకాశం ఉందని ప్రభుత్వ మాత్రం గత రెండు సంవత్సరాలుగా కేవలం 500 కోట్లు కేటాయించడానికి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు భువనగిరి శాసనసభ్యులు కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో బస్వాపురం ప్రాజెక్టు కోసం ప్రస్తావిస్తూ 100 కోట్లు కేటాయించాలని కోరినప్పటికీ ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించడానికి 210 కోట్లు కేటాయించాల్సి ఉందని 100 కోట్లతో ఏ రకంగా పరిహారాన్ని అందిస్తారన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో 500 కోట్లను కేటాయించి పనులను పూర్తి చేసి మూసీ కాలుష్యం నుండి విముక్తి కల్పించేందుకు బస్వాపురం ప్రాజెక్టును నింపి ప్రజలకు సాగునీటి అందించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మూసీ ప్రక్షాళనతోపాటు బస్వాపురం ప్రాజెక్టు నిధుల కేటాయింపు పై స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేకుండా ఉన్నదని వెంటనే నిధుల కేటాయింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఎం భవిష్యత్తు కార్యాచరణ ను ప్రకటిస్తుందని ప్రజాభవన్ ముట్టడిని నిర్వహిస్తామని హెచ్చరించారు అదే విధంగా సహకార సంఘాల కు ఎన్నికలను నిర్వహించాలని నామినేటెడ్ చేసుకొని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రైతుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా సహకార సంఘాల సొసైటీల చైర్మన్ ల ఎంపికలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్, దుబ్బ లింగం, కవిడే సురేష్, బూడిద మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు చట్టాలను వెంటనే విరమించుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** పార్లమెంటు సమావేశాలలో అడ్డదారిగా మోడీ ప్రభుత్వం ఆమోదింప చేసుకున్న లేబర్ కోడ్లను, విద్యుత్ సవరణ బిల్లును, జీ రాం జీ బిల్లును, న్యూక్లియర్ రియాక్టులకు ప్రైవేటు వ్యక్తులకు అవకాశం కల్పించడం లాంటివి వెంటనే విరమించుకోవాలని వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ తెలిపారు. వాటికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష? అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతు కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కోడ్‌లతో కార్మికులు సమ్మె హక్కును కోల్పోతారనీ , ఉద్యోగ భద్రత ఉండదనీ, కనీస వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారని అన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదనీ దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే విద్యుత్ సవరణ చట్టాన్ని మోడీ సర్కారు చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందనీ, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని తెలిపారు. సబ్సిడీ మీద విద్యుత్ పొందుతున్న విద్యా సంస్థలు, ఆస్పత్రులు ఆ సౌకర్యాన్ని కోల్పోతాయని తెలిపారు. కొత్త చట్టం ద్వారా విద్యుత్ లైన్లను ప్రయవేటు కంపెనీలు




వాడుకునే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని అన్నారు. అదానీ, అంబానీ, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయుం తీసుకున్నదని విమర్శించారు. పర్యావరణం దెబ్బ తిన్నా, మనుషులు చచ్చినా సరేగానీ కార్పొరేట్ల లాభాలే ముఖ్యమన్నట్టు మోడీ సర్కారు వ్యవహరిస్తుందని విమర్శించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెల్లికంటి జంగయ్య, కోటా అశోక్ , సామ జంగారెడ్డి, కల్మూరి బిక్షపతి, బోయపల్లి పుష్పలత పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని మునుగోడు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కంకణాల సంధ్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతి, బ్యాక్‌లాగ్ ఖాళీలు (6వ తరగతి, 7వ తరగతి, 8వ తరగతి మరియు 9వ తరగతుల) ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు.అర్హులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో సమాచారం అందేలా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ప్రవేశాల నోటిఫికేషన్‌ను జిల్లా, మండల , గ్రామ స్థాయి అధికారులు వాట్సాప్ గ్రూపులలో అలాగే ఇతర అందుబాటులో ఉన్న అన్ని సమాచార మార్గాల ద్వారా విస్తృతంగా ప్రచా రం చేయవలసిందిగా కోరారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను కలెక్టర్ హనుమంత రావు తెలియజేశారు.శుక్రవారం ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సంద ర్భంగా. వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ని కలిసి పేద విద్యార్థులకు అవసరమగు బుక్స్, పెన్, దుప్పట్లు వంటి వస్తువులను కలెక్టర్ కి అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివ ృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొని కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

